LVPEI
So that all may see

# వార్తలు @

మార్చి 2016

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

## పంచమ వార్షికోత్సవాలు




### ఐ బ్యాంకింగ్, ఎడ్యుకేషన్ వ్యవస్థలలోని భాగాలు లాంఛన ఆరంభం...

విజయవాడ, ఫిబ్రవరి 19 ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి) విజయవాడలో తాడిగడపలోని కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం నేత్ర వైద్య సేవలలో తన అయిదేళ్ళ మైలురాయిని పూర్తి చేసుకుంది. నేత్ర వైద్య విజ్ఞాన రంగంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన ఎల్విపిఇఐ ఇప్పుడు తన సేవల విస్తరణలో భాగంగా "ఆంధ్రప్రదేశ్ ఐ బ్యాంకింగ్" (తేజ్ కొహ్లి ఐ బ్యాంక్) ను ఆరంభించింది. ఈ నెల 19వ తేదీ శుక్రవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబునాయుడు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విజయవాడ కేంద్రంగా సేవలు అందించే ఈ "ఆంధ్రప్రదేశ్ నోడల్ బ్యాంక్" వ్యవస్థలో విదేశీ అత్యున్నత ప్రమాణాలు పాటించడంతోపాటు శిక్షణ మరియు అభివృద్ధి అదేవిదంగా నేత్రదానం (ప్రతిజ్ఞ) చేసేవారి వివరాలను నమోదు చేసుకోవడంతోపాటు ట్రాన్స్‌ప్లాంటేషన్ సేవలు కూడా లభ్యమవుతాయి.






అమెరికాకు చెందిన "సైట్ లైఫ్" సంస్థ దీనికి సాంకేతిక సలహాదారుగా వుంటుంది. అదేవిధంగా రాబోయే భవిష్యత్ 25 ఏళ్ళ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు నేత్ర వైద్య సేవలను మరింత విస్తరించేందుకు, నేత్ర వైద్య రంగంలో అభివృద్ధిని మరింత పెంపొందించేందుకు ఎల్విప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కొన్నేళ్ళ క్రితమే వ్యూహాత్మకంగా "అకాడమీ ఆఫ్ ఐకేర్ ఎడ్యుకేషన్"కు శ్రీకారం చుట్టింది. పేషంట్ల శాతానికి అనుగుణంగా నేత్ర వైద్య రంగంలో మానవవనరులను వినియోగంలోకి తీసుకువరవడం దీని ప్రధాన లక్ష్యం. ఈ క్రమంలోనే కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ మరియు పట్టణ పేదరిక నిర్మూలన, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ఎం వెంకయ్యనాయుడు శుక్రవారం నాడు కోడె వెంకటాద్రిచౌదరి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థలోని భాగాన్ని ఆరంభించారు.

దీంతోపాటు శ్రీ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన "చిల్డ్రన్స్ ఐ హెల్త్"ను రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి శ్రీ కామినేని శ్రీనివాసరావు ఆరంభించారు. అమెరికాకు చెందిన యునైటెడ్ స్టేట్స్ ఏజన్సీ ఫర ఇంటర్‌నేషనల్ డవలపెమెంట్ (యుఎస్ ఎయిడ్) సహకారంతో ఎల్విపిఇఐ కృష్ణాజిల్లాలో ఈ ప్రాజెక్టును చేపట్టింది.

## 127, 128, 129, 130 విజన్ సెంటర్లు ప్రారంభం









ఎల్విప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ 127, 128 విజన్ సెంటర్లను జనవరి 29వ తేదీ, 129, 130 విజన్ సెంటర్లను జనవరి 30వ తేదీన ప్రారంభించారు. అమెరికాకు చెందిన వన్‌సైట్ ఫౌండేషన్ సంస్థ వీటికి స్పాన్సరర్‌గా వ్యవహరిస్తోంది. నిర్వహణా వ్యయాన్ని శ్రీమతి శ్రీ బొల్లు మురళీమోహన్ కుటుంబం వారు అందిస్తున్నారు.

127 విజన్‌సెంటర్ : బొల్లు రంగ్నయ్య విజన్ సెంటర్ , గూడూరు,నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

128 విజన్ సెంటర్: బొల్లు శ్రీహరిరావు విజన్ సెంటర్, రాపూరు, నెల్లూరు జిల్లా. ఆంధ్రప్రదేశ్.

129 విజన్‌సెంటర్: బొల్లు రాఘవయ్య విజన్ సెంటర్, కోట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

130 విజన్ సెంటర్: బొల్లు రామయ్య విజన్ సెంటర్, నాయుడుపేట, నెల్లూరు జిల్లా, ఆం.ప్ర అమెరికాకు చెందిన వన్‌సైట్ ఫౌండేషన్ ఇండియా, సౌత్ ఈస్ట్ ఏషియా మేనేజర్ శ్రీప్రితికా ఇందనాని, శ్రీమతి శ్రీ బొల్లు మురళీమోహన్‌గారి కుటుంబం, ఇతర కుటుంబ సభ్యులు, స్థానిక పెద్దలు, నాయకులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ విజన్ సెంటర్లు నెల్లూరు లోని స్వర్ణభారత్ ఐ సెంటర్‌కు అనుబంధంగా పనిచేస్తాయి. ఈ సెంటర్ల ప్రారంభంతో ఎల్విపిఇఐ నెట్‌వర్క్ 150 విజన్ సెంటర్లతో విస్తరించింది.

డియర్ బ్యూలా గారు,



సరికొత్త ప్రపంచం మొబిలిటీ గార్డెన్ – నా 11 నెలల పసిబిడ్డతో విజయవాడ ఎల్వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని కె.వి.సి ప్రాంగణానికి వెళ్ళినప్పుడు మధురానుభూతికి లోనయ్యాను. అక్కడ వినూత్నరీతిలో ఏర్పాటు చేసిన మొబిలిటీ సెన్సరీ పార్కును సందర్శించి నాబిడ్డ, నేను ఎంతో ఆనందించాము. నా బిడ్డ సివిఐ (కార్టికల్ విజువల్ ఇంపైర్‌మెంట్) రుగ్మతో బాధపడుతున్నాడు. అయితే నా బిడ్డను పరీక్షించిన డాక్టర్ నిరంజన్ పెహెరే ఒకసారి మొబిలిటీపార్కును సందర్శించమని కోరడంతో నాబిడ్డతో సహా లోపలికి వెళ్ళాము. పార్కులో ఏర్పాటు చేసిన వివిధ అంశాలను చూడగానే నా బిడ్డ ఎంతో ఆనందించాడు. ప్రతిస్పదించాడు. అది పరిశీలించిన నేను ఎంతో ఆనందించాను. పార్కులో ఏర్పాటు చేసిన బోటు, మొక్కలు, వివిధ మార్గాలు, దేశ నాయకుల ప్రతిమలు, వివిధ జంతువుల బొమ్మలు, మొక్కల అమరిక, ఇవన్నీ చూసి నా బిడ్డ ఎంతో ఆనందించాడు. చూపుకు సంబంధించిన రుగ్మతోతో బాధపడే నా కొడుకు పార్కులోని అంశాలకు అంతగా ప్రతిస్పందించడం నాకు ఆనందం కలిగించింది. ఈ పార్కును నిర్మించి, నిర్వహిస్తున్న ఎల్విపిఇఐ టీం వారు ఎంతో అభినందనీయులు. అవకాశం దొరికినప్పుడు తప్పక మరోసారి సందర్శిస్తాను.

అన్నుమన్‌గోస్వామి

## అవార్డులు... గౌరవాలు

సృజన ఇన్నోవేషన్ సెంటర్‌కు చెందిన ప్రేమ్‌నందిని సద్గుణం మరియు ఆమె టీం సభ్యులకు "పీడియాట్రిక్ పెరీ మీటర్... ఎ నావెల్ డివైస్‌టు చెక్ విజువన్ ఫీల్డ్ ఆఫ్ బేబీస్" ను అభివృద్ధి చేసినందుకుగాను బయో ఏషియా ఇన్నోవేషన్ అవార్డును అందుకున్నారు. ఫిబ్రవరి 10వ తేదీ.




ది అసోసియేషన్ ఆఫ్ రిసెర్చ్ ఇన్ విజన్ అండ్ ఆప్తాల్మాలజీ వారు ఆరంభించిన 2016 ఎఆర్‌విఓ గ్లోబల్ మెంటర్‌షిప్ కార్యక్రమానికి సుబ్రతా చక్రవర్తిగారు మెంటర్‌గా ఎన్నికయ్యారు.

ఆప్టిమెట్రీ అండ్ విజన్‌సైన్స్ (ఓవిఎస్) జర్నల్‌కు అసోసియేట్ ట్రాపికల్ ఎడిటర్‌గా సేవలు అందించేందుకు శ్రీకాంత్ భరద్వాజ్‌గారు ఆహ్వానించబడ్డారు.

ఈఏడాది ఒమన్‌లోని మస్కట్‌లో జరిగిన 8వ అంతర్జాతీయ కాంగ్రెస్ ఆఫ్ గ్లకోమా సర్జరీ మీటింగ్ (ఐసిజిఎస్)లో డాక్టర్ వనితాపారక్‌రేస్ ప్రవేశపెట్టిన "ఆస్టిలో ఐరిడో జోనులో హైలాయిడో విట్రాక్టమీ (ఐజెడ్‌హెచ్‌వి): యాంటీరియర్ సెగ్మెంట్ సొల్యూషన్ ఫర్ పోస్టీరియర్ సెగ్మెంట్ కాంప్లికేషన్ .. ప్రివెంటింగ్ ఆక్వీస్ మిస్ డైరెక్షన్స్ ఇన్ హై రిస్క్ పేషంట్స్ పోస్టర్‌కు ఉత్తమ పోస్టర్ అవార్డు లభించింది. ఫిబ్రవరి 17 నుండి 20 వరకు ఈ అంతర్జాతీయ సమావేశాలు జరిగాయి.

జనవరి 30వ తేదీన లీలావతి హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌వారు, హెల్త్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ ఆఫ్ ఇండియా (హిమ) వారు సంయుక్తంగా నిర్వహించిన "ట్రాన్ఫర్మేషన్ ఆఫ్ పేపర్ టు పేపర్‌లెస్ రికార్డ్సు" వర్క్‌షాపుకు కిశోర్‌బాబుగారు స్పీకర్, మోడరేటర్‌గా వ్యవహరించారు.



జనవరి నెల 30వ తేదీన జరిగిన సైట్‌లైఫ్ వార్షిక సమావేశంలో 2015వ సంవత్సరానికి గాను "ఎక్సలెన్ ఇన్ ఐ బ్యాంకింగ్" స్పెషల్ అవార్డును రామాయమ్మ ఇంటర్‌నేషనల్ ఐ బ్యాంక్ గెలుచుకుంది. 2000పై చిలుకు ట్రాన్స్‌ప్లాంటేషన్ల మైలురాయిని సంస్థ అధిగమించింది.

తెలంగాణా ప్రభుత్వ హార్టీకల్చర్ విభాగం వారు నిర్వహించిన 2016 గార్డెన్ ఫెస్టివల్‌లో ఎల్విపిఇఐ హైదరాబాద్ కల్లం అంజిరెడ్డి క్యాంపస్ రెండవ బహుమతి గెలుచుకుంది. ఫిబ్రవరి 13వ తేదీన ఈ వన పోటీలు జరిగాయి.



## అనురాధ చూపులో మార్పు...... తల్లిదండ్రుల్లో ఆనందం



కోల్‌కతాకు చెందిన అనురాధ మండల్ (8) స్వభావసిద్ధంగా చాలా హుషారైన పిల్ల. ఆ వయసులో పిల్లలకు వచ్చే రకరకాల సందేహాలకు సంబంధించి తల్లిదండ్రులను ప్రశ్నిస్తూ, ఆడుతూపాడుతూ వుండే తెలివైన పిల్ల. అనురాధ తల్లిదండ్రులు కూడా ఇప్పుడు తమ బిడ్డ చూపు విషయంలో ఆనందపడుతూ... గతాన్ని నెమరేసుకున్నారు.

నెలల ముందుగా అతి తక్కువ బరువుతో పుట్టిన అనురాధకు 6వ నెలలో కాటరాక్ట్ ఆపరేషన్ జరిగింది. అప్పుడు కూడా అనురాధ చూపులో అంత స్పష్టత లేదు. పుస్తకాలను అతిదగ్గరగా చదువుతుండడం, టి.వి.ని కూడా అతి దగ్గరగా చూడడం జరుగుతుండేది. ఆ తదనంతరం పరిస్థితిని చూసి అయిదేళ్ళ వయసులో ఇంట్రాక్యులర్ లెన్స్ కూడా అమర్చడం జరిగింది. ఆ తరువాత కోల్‌కతాలోని ఒక డాక్టర్ ఆమెకు మెల్లకన్ను వృద్ధి అయిందని గుర్తించి 16 ఏళ్ళ వయసు అనంతరం దానికి శస్త్ర చేయాల్సివుంటుందని సలహా ఇచ్చారు. అయితే హైదరాబాద్‌లోని ఎల్‌విపిఇఐ కి వెళ్ళమని సదరు డాక్టర్ సూచించారు.

2015 జనవరి , ఏడేళ్ళ అనురాధకు డాక్టర్ రమేష్ కెకున్యా పర్యవేక్షణలో మెల్లకన్ను శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగింది. కంటి చూపు పూర్తిగా మెరుగుపడిన అనురాధ ఇప్పుడు మారిన పిల్ల. "కోల్‌కతా లో ఇప్పుడు మా ఇంటి చుట్టుపక్కల వాళ్ళు , మా బంధువులు అందరూ అనురాధను చూసి ఎంతో ఆనందపడుతున్నారు. అనురాధలో చాలా మార్పు వచ్చిందని ఆనందపడుతున్నారు." " మేము కూడా మాకు తెలిసిన వారందరికీ చెప్పేది ఏమంటే మీ పిల్లల్లో కూడా ఇటువంటి సమస్యలను గుర్తించినట్లయితే ఎల్‌విపిఇఐ కి తీసువెళ్ళండని అంటున్నామని " అనురాధ తల్లి దండ్రులు చెప్పారు.

## 9వ వార్షిక ఆంటోనియో కాంప్లిమౌడ్ పరిశోధనా సదస్సు

9వ వార్షిక ఆంటోనియో కాంప్లిమౌడ్ పరిశోధనా సదస్సు జనవరి 31వ తేదీన జరిగింది. లండన్‌లోని మోర్‌ఫీల్డ్ కంటి ఆసుపత్రి కన్సల్‌టెంట్ ఆప్తాల్మిక్ సర్జన్ , గ్లకోమాలో స్పెషలిస్ట్ ప్రొఫెసర్ పెంగ్‌కా ఈ సదస్సునుద్దేశించి ప్రసంగించారు. "రిపేర్ టు రీజనరేషన్.. ట్రాన్స్‌లేషనల్ రీసెర్చ్ ఛార్జెస లైవ్స్" అంశంపై సదస్సులో విశ్లేషించారు. బెంగుళూరు చెందిన ప్రొఫెసర్ నాగరాజ, ప్రొఫెసర్ రోసిన్, మాస్ట్రిచ్‌కు చెందిన ప్రొఫెసర్ గోబెల్,ప్రొఫెసర్ ఉష్మిత కౌశిక్, అదేవిధంగా ఎల్‌విపిఇఐ పరిశోధనా విభాగం వారు తమతమ విశ్లేషణలు చేశారు.



## "మెదడు ... కన్ను" పై సదస్సు

జర్మన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ (లియోపాల్డిన) మరియు ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ ( న్యూఢిల్లీ) వారు సంయుక్తంగా హైదరాబాద్‌లోని ఎల్‌విపిఇఐలో సదస్సు నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సులో జర్మనీ, బెల్జియం, నెదర్‌లాండ్స్, హంగరి, యునైటెడ్ కింగ్ డమ్ దేశాలకు చెందిన 11 మంది శాస్త్రజ్ఞులు పాల్గొని తమ అంశాలను ప్రదర్శించారు. అదేవిధంగా భారతదేశంలోని కోల్‌కతా, బెంగుళూరు, పూనె, ముంబాయి, కాన్పూర్, మానెసర్, హైదరాబాద్ లనుండి 12 అంశాలను వివరించారు. విజువల్ పర్సెప్షన్ మరియు యాక్షన్, విజువల్ రెస్టోరేషన్, బ్రెయిన్ డెవప్‌మెంట్ అండ్ క్లినికల్ తదితర అంశాలు వున్నాయి.

## ఆ సమయంలో... ఈరోజు... తరువాత.....

మన సంస్థలో టెలిఫోన్ విభాగానికి సంబంధించి ఇటీవల ఏర్పడిన సాంకేతిక సమస్య కారణంగా సిబ్బంది తీవ్ర అసహనానికి లోనయ్యారు.... అది పరిష్కారం అయిన తరువాత గానీ తిరిగి మనం విధులు సక్రమంగా నిర్వహించుకోలేకపోయాము. ఇప్పటి ఈ సంఘటన 1987.. 1990 లలో జరిగిన అప్పటి సంఘటనలకు అనుసంధానమై నా మస్తిష్క అంతరాలలోని దొంతరలను సుతారంగా స్పర్శించింది. ఇంటర్‌కమ్ వ్యవస్థను పెట్టుకోవడానికి అప్పట్లో మన సంస్థకు ఆర్థిక పరిస్థితి అనుకూలించక కేవలం అత్యవసరమైన పేషంట్‌కేర్ వద్ద మరియు ఆఫీసులోని ప్రధాన ప్రాంతాలలో ల్యాండ్‌ఫోన్‌లతో పనులు చక్కదిద్దే వాళ్ళం. మాట్లాడుకోవడానికి ఇంటర్‌కమ్ వ్యవస్థ లేకపోవడం వల్ల ఆఫీసులోని ఒక విభాగం నుండి మరో విభాగానికి , అలాగే మెట్ల మార్గం ద్వారా నడుచుకుంటూ వెళ్ళి సిబ్బందితో మాట్లాడి పనులు చక్కబెట్టేవాళ్ళ. శారీరకంగా ఆరోగ్యంగా వుండడానికి ఇది ఎంతో దోహదపడేది. కాని సాంకేతిక విప్లవం, సమాచార విప్లవం ద్వారా వచ్చిన మార్పులు, ఇచ్చిన అధునాతన సౌకర్యాలు మొబైల్‌లు, ఈ మెయిలింగ్‌లు, వాట్సప్‌లు... యువత సమర్థవంతంగా పని చేసేదానికి దోహదపడుతున్నాయి.

## సందర్శకులు.... నవీకరణలు

ప్రొఫెసర్ సర్ పెంగ్ కావ్, యుసిఎల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆప్తాల్మాలజీ అండ్ మోర్ ఫీల్డ్స్ ఐ హాస్పిటల్ గెస్ట్ లెక్చర్ "మై జర్నీ" , ఫిబ్రవరి 1వతేదీన జరిగిది.

ప్రొఫెసర్ బ్రయాన్ బరస్కై, ప్రొఫెసర్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఆప్టమెట్రి, యూనివర్శిటీ ఆఫ్ కాలిఫోర్నియా, బర్కిలీ, యు.ఎస్.ఎ: గెస్ట్ లెక్చర్ " ఫ్రం విజన్ రియలిస్టిక్ రెండరింగ్ టు విజన్ కరక్టింగ్ డిస్‌ప్లేస్", ఫిబ్రవరి 9.

మిస్ కిర్‌స్టే ఫ్లెమింగ్, మిస్ కాండిక్ హంటర్,డాక్టర్ అరవింద్‌సింగ్, డాక్టర్ తారిక్ సబూర్, డాక్టర్ అజయ్ త్రిపాఠి, డాక్టర్ స్కాట్ ముయిర్, డేవిడ్ మాన్స్‌ఫీల్డ్, డాక్టర్ అరవింద్‌రెడ్డి, డాక్టర్ వీరబాబు సెంధిత్ మహరాజన్, డాక్టర్ మహమ్మూద్ ఎల్‌స్తెవి, డాక్టర్ మహమ్మద్ అబ్దుల్‌నబి, రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్ అండ్ సర్జన్స్ ఆఫ్ గ్లాస్గో ఫిబ్రవరి 15, 16 తేదీల్లో ఎఫ్.ఆర్.సి.ఎస్ పరీక్ష నిర్వహించారు.

మొట్టమొదటి టెలీ ఆప్తాల్మిక్ స్లిట్ ల్యాంప్‌ను పాల్వంచ సెకండరీ సెంటర్‌లో ఏర్పాటు చేశారు. విజన్‌సెంటర్‌లలో ఏర్పాటు చేయబోయే డ్రోన్ స్లిట్ ల్యాంప్‌లు ప్రస్తుతం ట్రయల్ దశలో వున్నాయి.

ఒక్కనెలలో అత్యధికంగా 273 హార్వెస్టెడ్ టిష్యూ ఆర్.ఐ.ఇ.బి పంపిణీ చేసింది. జనవరి నెలకు సంబంధించి ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు అనుకూలంగా వున్న కార్నియాలను దేశ వ్యాప్తంగా వున్న సర్జన్‌లకు పంపిణీ చేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ప్రకాశంజిల్లా కందుకూరులోని సుధాకర్ మరియు శ్రీకాంత్‌రవి ఐ సెంటర్ సప్తమ వార్షికోత్సవ వేడుకలు ఫిబ్రవరి 1వ తేదీన జరిగాయి.

కర్నాటక బెల్లారిలోని వై.మహాబలేశ్వరప్ప స్మారక నేత్ర కేంద్రం మూడవ వార్షికోత్సవ వేడుకలు ఫిబ్రవరి 13వ తేదీన జరిగాయి.

విజయవాడ కోడె వెంకటాద్రిచౌదరి క్యాంపస్ 5వ వార్షికోత్సవ వేడుకలు ఫిబ్రవరి 16వ తేదీన జరిగాయి.

ఖమ్మం జిల్లా పాల్వంచలోని నవభారత్ నేత్ర వైద్య కేంద్రం పంచమ వార్షికోత్సవ వేడుకలు ఫిబ్రవరి 19న జరిగాయి.

ప్రకాశం జిల్లా ఎర్రుపాలెం విజన్‌సెంటర్ 9వ వార్షికోత్సవ వేడుకలు ఫిబ్రవరి 22వ తేదీన జరిగాయి.

విజయనగరం జిల్లా లక్కవరపుకోట, భోగాపురం, లక్కిడం విజన్ సెంటర్ల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఫిబ్రవరి 25వ తేదీన జరిగాయి.

ఒరిస్సా రాజగంగాపూర్ ఓ.సి.ఎల్. ఐ సెంటర్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఫిబ్రవరి 27వ తేదీన జరిగాయి.

ఆంధ్రప్రదేశ్, ఖమ్మం జిల్లా ఇల్లెందు, కల్లూరు విజన్ సెంటర్ వార్షికోత్సవ వేడుకలు ఫిబ్రవరి 28వ తేదీన జరిగాయి.

## Our Support in February

**Bhubaneswar**
Ravi Churiwalla, Creative Foundation
Chhoton De
Jogendra Kumar Pradhan

**Bangalore**
Appasami Prasanth
Nambi Parthasarathy

**Chennai**
India Motor Parts & Accessories Ltd

**East Godavari**
G Surayyiah
Gadiraju Vijaya Rama Raju

**Ghaziabad**
Anu Karan

**Hyderabad**
Aurobindo Pharma Limited
Ashok Malpani
Chetan Krishna Maddineni
Evita Fernandez
Jitender Sharma
Nava Bharat Energy India Limited
Pavuluru Ajitha
P Annapurna Reddy
Ramesh Prasad, Media Corporation Pvt Ltd
Prahlad Annamraju
Revathy Dandapani
Radha Agarwal
Vijayalakshmi Rangan

**Kolkata**
Sandip Mukherjee

**Medak**
Patalla Vasantha Reddy
Rotec Transmissions (pvt) ltd

**Nasik**
Monoj Shinde

**Nepal**
Neeru Gupta

**Panjim**
Basil A D Cunha

**Rajahmundry**
Kella Lakshmi

**Texas**
Manjeri A Venkatachalam

**Visakhapatnam**
B Papa Rao
D B A Raju
N Lalaitha w/o N Srinivasa Rao
N S V Mahalakshmi
S R L Limited
S N Subbiah
S R K K V K N Raja Bahadur


**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఎక్స్‌టెన్షన్: 91 40 30484669/30484670
ఈ-మెయిల్ : info.hyd@lvpei.org

పాటియా, భుబనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ-మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ-మెయిల్: info.vizag@lvpei.org

కోడే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ-మెయిల్: KVC-appointment@lvpei.org